# కన్నీళ్ళు తెరచిన కారుణ్యం

పెరట్లో మట్టిదిబ్బపక్కనే వున్న గాటనాను కుని కూర్చున్న తిరపతప్ప, కొంచెం దూరంగా పాకలో వున్న మాలక్ష్మివైపు తదేకంగా చూస్తున్నాడు

మాలక్ష్మిది తెల్లని పాల నురుగులాంటి శరీరం.... మెరిసే నల్లని కళ్ళు ... ఆ కళ్ళల్లో ఆకాశమంత అభిమానం సముద్రమంత ప్రేమ...! అలా చూస్తూ, ఆ కళ్ళల్లో కనిపించే అనిర్వచనీయమైన అనురాగాన్ని అందుకుంటూ, ఆకలీదప్పి కాకూడా మరచిపోయి అలాగే వుండిపోవాలనిపిస్తుంది తిరపతప్పకి

ఇప్పుడు చిక్కిపోయిందికాని పదేళ్ళక్రితం మాలక్ష్మి తన ఇంటికొచ్చినప్పుడు చుక్క! చిక్కతేనెం? ఆ చక్కదనం ఎక్కడికి పోతుంది?

అనుబంధం ఏర్పడటానికి అరక్షణం చాలు! అలాంటిది పదేళ్ళ బంధం! త్రెంచుకోవటం అంత సులువా? మనసుకి ఉరిశిక్ష వేసి కళ్ళల్లో నిప్పులు పోసినా త్రెంచటానికి వీలుపడని మమతానుబంధం అది

తన పక్కన మాలక్ష్మి హొయలుగా నడుస్తుంటే- ఊళ్ళో జనాలు ఎంత ఈర్ష్యగా చూసేవారనీ! ఇంటికొచ్చింతర్వాత దిష్టి తీస్తేనే గానీ తృప్తి కలిగేదికాదు. ఇప్పుడలా నడిచే ఓపిక మాలక్ష్మికీ లేదు. దిష్టితీసే అవసరం తనకూ లేదు ఒకరినొకరు ఆప్యాయంగా చూసుకుంటూ, పాత జ్ఞాపకాల్లోని తీపిగుర్తుల్ని మననం చేసుకోవటం తప్ప....

ఆ జ్ఞాపకాలు సూదులై గుండెల్ని తూట్లు పొడుస్తుంటే, కళ్ళకు నీటిపొరలు కమ్ముకుపోతుంటే- తనలో తానే గొణుక్కుంటున్నాడు తిరపతప్ప

"....నాలాగే, నువ్వు కూడా నీ బాధని నీలోనే దాచుకుని కుమిలిపోతున్నావ్ కదూ? నన్నేం చేయమంటావ్ చెప్పు? నేను చేతకానివాణ్ణి మాలచ్మీ! నాలుగురాళ్ళు లేనివాణ్ణి. అయినా ఒంట్లో సత్తువనీ, ఉత్సాహాన్నీ ఓ యేటికోయేడు పాడు కరువు తినేస్తోంది. ఈ కరువే లేకపోతే మన బతుకులు ఇలా వుండేవా? నీకు అన్యాయమే చేశాను. తల్లిలేని పసివాణ్ణి పాలిచ్చి, కాపాడింది నువ్వు....! అలాంటి ఉపకారంచేసిన నీకు ... ఇప్పుడిలా...."

తిరపతప్ప గొంతు గాద్గదికమవటంతో మరి మాటపెగల్లేదు దుఃఖం అక్కడే కొట్టుమిట్టాడింది కాసేపు చిరిగిన పైగుడ్డతో వస్తున్న కన్నీళ్ళను తుడుచుకున్నాడు గట్టిగా పిడిస్తే ఓ కంటినీరు తుడవటానికైనా సరిపోదు ఆ పైగుడ్డ!

నీళ్ళులేని రామాపురంలో వుంటున్న ఎన్నో పేద కుటుంబాల్లో తిరపతప్పది కూడా ఒకటి తిరపతిప్ప చిన్నతనం దివ్యంగానే గడిచింది. ఆ రోజుల్లో ఇందరు జనాలూ లేరు ఇంత కరువూ లేదు అందుకే తిరపతి వెంకన్నలా సేవలు చేయించుకున్నాడు కానీ అతని తండ్రి కాలంచేసేనాటికి కేవలం మూడెకరాల నేల మాత్రం మిగిలింది ఎంత చేస్తే ఆ నేలతల్లి కనికరిస్తుంది? అందుకే రోగిష్టి తల్లికీ, కాపురానికొచ్చిన భార్య మంగమ్మకీ, ఆ నేల తల్లికీ, ముగ్గురికీ తనే ఆధారమయ్యాడు

పెళ్ళిచేసుకుని, భార్యను కాపురానికయితే తీసుకొచ్చాడుకానీ, తనూ సుఖపడలేదు.... భార్యనూ సుఖపెట్టలేదు.. కారణం ఊరిని ముంచేస్తున్న కరువు! గట్టుగా, ఎంతో పరువుగా నెట్టుకొస్తున్న ఎన్నో బ్రతుకుల్ని దిక్కున్నపడేసింది కరువు....

రెండుపూటల మాట అలా వుంచి కనీసం ఒక్క పూటయినా కడుపు నింపుకోవటం కష్టమయిపోయింది తిరపతప్ప కుటుంబానికి. వున్న కొద్దిపాటి పొలమూ- నీరందక- ఇహ తనవల్ల కాదని మొరాయించింది. సకాలంలో వర్షాలుపడితే నాగలి చకచకా సాగదూ...?


పోనీ ఊరువిడిచి వెళ్ళిపోదామంటే- అక్కడెక్కడో తిండిగింజలు దొరుకుతాయన్న నమ్మకం ఎక్కడుంది? పైగా పుట్టి పెరిగిన ఊరుమీది మమకారాన్ని చంపుకోవటం తనవల్ల కాలేదు తిరపతప్పకీ ఆ ఊరికీ వున్న అనుబంధం అలాంటిది. తన ఇల్లు సూర్య చంద్రులు పరామర్శించే పూరిల్లే కావచ్చు కానీ ఆ ఇల్లు తనకెందుకో చల్లగా వుంటుంది.

**నెలలు నిండుతున్నకొద్దీ భయం గూడుకట్టుకోసాగింది అందుకు కారణం లేకపోలేదు. మంగమ్మ కడుపులో ప్రాణి పెరుగుతూంటే- ఆమె ఆరోగ్యం మాత్రం క్షీణించిపోసాగింది. సరయిన ఆహారం అందక పోవటంతో ఒంటికి నీరుపట్టింది వైద్యంకోసం ఎకరం నేల అమ్మివేసాడు**

జిడిగుంట రామ-చంద్రమూర్తి, శశిధర్

ఆ చెల్లదనాన్ని వదిలిపెట్టి తాను వెళ్ళలేదు అదేదో తన బలహీనత... అంతే!

అసలే పెరుగుతున్న కరువు తరిగిపోతున్న ఆదాయం .. రోజులా అంతంత మాత్రంగా గడుస్తున్న సమయంలో మంగమ్మ పిల్లోను కోనటం అంత సంతోషమనిపించలేదు తిరపతప్పకి.



నెలలు నిండుతున్న కొద్దీ భయం గూడు కట్టకోసాగింది అందుకు కారణం లేకపోలేదు. మంగమ్మ కడుపులో ప్రాణి పెరుగుతూంటే-ఆమె ఆరోగ్యంమాత్రం క్షీణించిపోసాగింది. సరియైన ఆహారం అందకపోవటంతో ఒంటికి నీరుపట్టింది వైద్య సహాయంకోసం తనకున్న మూడెకరాల్లోనూ ఒక ఎకరం నేల అమ్మవలసిన పరిస్థితి ఏర్పడింది.

నేలతల్లి నయితే అమ్మగలిగేడుగానీ-పుట్టిన మగపిల్లాడి తల్లినిమాత్రం దక్కించుకోలేక పోయాడు తిరపతప్ప. కాన్పు సమయంలో ధనుర్వాతం కమ్మేసి నోరు పడిపోయింది మంగమ్మకి. పసికందును మాత్రం ఎలాగో ప్రాణాలతో బయటకు తీయగలిగింది మంత్రసాని. దీనంగా పసివాడివైపూ. భర్తవైపూ చూసి ప్రాణాలు వదిలింది మంగమ్మ. అక్కడితో నిస్సహాయుడైపోయాడు తిరపతప్ప

మళ్ళీ పెళ్ళి చేసుకోమన్నారు. ఎన్నాళ్ళిలా వుంటావన్నారు. కనీసం పసివాడికోసమయినా తప్పదన్నారు అలా ఎంతమంది పోరినా. పిల్లనివ్వటానికి ఎంఎరు ముందుకొచ్చినా. కన్నతల్లి మొత్తుకున్నా ససేమిరా ఒప్పుకోనన్నాడు తిరపతప్ప. భార్య ఆత్మశాంతికోసం కొడుకుని బాగా పెంచి పెద్దచేయాలని నిశ్చయించుకున్నాడు. అందుకే మరో ఎకరం అమ్మేసి మాలక్ష్మిని కొనుక్కొచ్చాడు

ఆ గోవుమాలక్ష్మినే-తన బిడ్డకు కన్నతల్లిని చేశాడు.

ఇప్పుడు తన కొడుకు శంకరప్ప. పుస్తకాలు చంకన పెట్టకుని. అమాయకం వుట్టిపడే కళ్ళతో బడికి పోతూంటే అదింతా మాలక్ష్మి చలవేనను కుంటూ మురిసిపోతాడు తిరపతప్ప పొద్దున్నా సాయంత్రం దానికి దాణా పెట్టేంతవ్వాత-రెండు చేతులూ జోడించి కృతజ్ఞతాపూర్వకంగా నమస్కరిస్తాడు.

తల్లిలేని తన బిడ్డకు తల్లయిన మాలక్ష్మి అంటే అందుకే అతనికి పంచప్రాణాలు....!

వెలకట్టలేని ఆ ప్రాణాలు. ఇవాళ తన కొడుకు ప్రాణాన్ని కాపాడ్డానికి అవసరమవుతాయివి. తిరపతప్ప కలలోకూడా ఊహించలేదు కానీ నిజంగా ఊహించని ఘోరమే జరిగిపోయింది.

అంతకు ముందురోజు.... బడికి వెళ్ళిన శంకరప్ప చీకటిపడినా ఇంటికి రాకపోయేసరికి తిరపతప్పకి ఆందోళన కలిగింది

లేనిపోని భయాల్ని ఊహించే మనసును అదుపులో పెట్టుకోవటానికి శతవిధాల ప్రయత్నిస్తూ-బడివైపు నడిచాడు ..

పాటిమీద పాడుబడ్డ రామాలయం దగ్గర మలుపు తిరుగుతూంటే-బడిపిల్లల గుంపు కనిపించింది.... ఆ గుంపుమధ్యలో తన కొడుకు శంకరప్ప ..! గిలగిలా తన్నుకుంటున్నాడు. ఒక్కవుదుటున వాణ్ణి తన భుజంమీద వేసుకుని-పక్క ఊళ్ళో వున్న ఆస్పత్రికి తీసుకెళ్లాడు తిరపతప్ప

అక్కడి డాక్టరు పరీక్షలన్నీచేసి వ్యాధేమిటో నిర్ధారణగా చెప్పేశాడు....

శంకరప్పకి పోలియో! పసిపిల్లలకు రాకూడని రోగం! వందరూపాయలు చేతిలో పెడితే చికిత్స ప్రారంభిస్తానన్నాడు డాక్టరు. ఆలస్యంచేస్తే కాలు పూర్తిగా పడిపోతుందని హెచ్చరించాడు.

వందరూపాయలు!.... ఎక్కణ్ణించి తెస్తాడు?.... ఎవరిస్తారు?.... అసలు ఎవర్ని అడగ్గలడు?.... తనకంటూ మిగిలివున్న ఎకరంనేలా అమ్మబోయినా అప్పటికిప్పుడు ఎవరుకొంటారు?.... పోనీ తన ఇల్లు తాకట్టు పెట్టి డబ్బు తెద్దామన్నా ఆ ఊళ్ళోని షావుకార్లు అనంతపురమో, అయోధ్యానగరమో వెళ్ళిపోతే-తానేం చెయ్యగలడు?....

అలా అని నిస్సహాయంగా చూస్తూ-తన కొడుకుని ఆ భయంకర వ్యాధికి బలిపెట్టి ఊరు కోలేడు. అలా వూరుకుంటే స్వర్గంలోవున్న తనభార్య తనను క్షమించదు...

సరిగ్గా అప్పుడే సలహాఇచ్చాడు పక్కింట్లో వుండే ఓబులేశం- 'ఆవును అమ్మెయ్యమని

"మాలక్ష్మిని అమ్మటమా?"- తలపై పిడుగుపడినట్టు చలించిపోయాడు తిరపతప్ప

"అవునప్పా బాగా ఆలోచించు.... అది పాలివ్వటం ఎప్పుడోమానేసె! తిండిసాలక రోజురోజుకీ నీరసించిపోతూంటే దాని ఉసురు కూడా నువ్వే పోసుకుంటున్నావు!.... ఈ కరువురోజుల్లో వట్టిగొడ్డును మేపటం బరువు కదా చెప్పు!"-

కాలుపడిపోయిన చిన్నకొడుకు తన కళ్ళ ముందు దీనంగా కనిపిస్తుంటే-తిరపతప్పలోని కారుణ్యాన్ని ఓబులేశం ఆలోచనలు లొంగ తీసుకుంటున్నాయి

ఒట్టిపోయిన ఆవును ఎవరు కొంటారప్పా?"— ఆలోచనలు ఓ రూపానికి వచ్చిన తర్వాత అడిగేడు

"ఇంకెవరూ?.... వాళ్ళే!"—

ఉలిక్కిపడ్డాడు తిరపతప్ప

"వాళ్ళకా?.... చచ్చినా అమ్మను!"— అన్నాడు

ఒట్టిపోయినాసరే-మాలక్ష్మి తన కళ్ళముందు ఉండితీరాలి చూస్తూ చూస్తూ ఆ ఘోరం చెయ్యలేడు

అలా అని శంకరప్పని ఒదులుకోగలడా?..

ఒక్కే మానసిక సంఘర్షణ!...

తిరపతప్ప మనసులో ఏర్పడ్డ ఈ ధర్మసంకట-పరిస్థితి నిమిష నిమిషానికీ దాని తీవ్రత్వం ప్రారంభించింది.

ఆ రాత్రి తెల్లవార్లూ ఆలోచించి-చించి చివరికి ఆ నిర్ణయానికి వచ్చాడు తిరపతప్ప ...

మరికాసేపట్లో మాలక్ష్మిని తీసుకుని బయల్దేరాలి ...

పెరట్లో మట్టిదిబ్బపక్కనేవున్న రాటని ఆనుకుని కూర్చున్న తిరపతప్ప-కొంచెం దూరంగా పాకలోవున్న మాలక్ష్మివైపు తదేకంగా-అందుకే చూస్తున్నాడు ...

సమయం దగ్గరపడుతూంటే-కళ్ళకు నీటి పొరలు కమ్మేస్తూంటే అక్కడినుంచి లేచివచ్చి మాలక్ష్మిని కౌగిలించుకున్నాడు

"మాలచ్మీ!.... ఆనాడు తల్లిలేని నా బిడ్డకి పాలిచ్చి పెంచింది నువ్వు...! ఈనాడు మళ్లీ నా బిడ్డని కాపాడుకుందుకు నీ ప్రాణాలే తీసేను కుంటున్నాను ... ఈ చేతుల్తో-నిన్ను కసాయి వాడికి అమ్మి నీ ఋణం తీర్చుకుంటున్న కసాయివాణ్ణి!.... దయా జాలీ, ప్రేమా ఏమీ లేనివాణ్ణి!.... నన్ను క్షమిస్తావా?"— ఇంక మాటలు పెగలక భోరుమన్నాడు పసిపాపలా ముఖం పెట్టుకున్నాడు.... మెడచుట్టూ చేతులేసి కౌగిలించుకున్నాడు

తిండిలేక నీళ్ళులేక బక్క చిక్కిన మాలక్ష్మి తిరపతప్ప బాధని అర్థంచేసుకుంది కాబోలు-దాని కళ్ళవెంటా నీళ్ళు!....

చరిత్ర పుటలు తిరగేసిచూస్తే-మానవ నాగరికత పుట్టింది నీళ్ళుండే తావుల్లోనే! ఇప్పుడానీళ్ళే కరువయితే! నాగరికతకి నరకం తప్పదు....

మరికాసేపటికి ఓబులేశం వచ్చాడు—

"అప్పా! బయల్దేరుదామా?" —అంటూ.

తిరపతప్ప కన్నీళ్ళు తుడుచుకున్నాడు. గుండె రాయిచేసుకున్నాడు.... మాలక్ష్మిని వెంటబెట్టుకుని బయటకు నడిచేడు....

దారిపొడుగునా కన్నీళ్ళు ... వెక్కిళ్ళు ... ఆలింగనాలూ .. వెంటవచ్చిన ఓబులేశం ఓదార్పులూ.... మందలింపులూ ....

పొద్దువాలేసరికి ఉరవకొండ చేరుకున్నారు అక్కడ ఊరవతల-ఎండిపోయిన చెరువుకట్ట ప్రక్కనే ఆగివున్న పశువుల్ని చూసిన తిరపతప్ప గుండె చెదిరిపోయింది....

కళ్ళముందు విలయతాండవం చేస్తున్న కరువుమీదా-కనిపించకుండా దాక్కున్న భగవంతుడిమీదా కసీ ద్వేషం చోటుచేసుకున్నాయి

ఒకటా.... రెండా.... వందలాది సంఖ్యలో పశువులు!....

తిరపతప్పని అక్కడేవుండమని-దూరంగా



## సిగ్గు


బజార్లో పోతున్నాడు భజనారావు

అతని జేబు కొట్టేయ బోయాడు సన్యాసి చటుక్కున చెయ్యిపట్టుకున్నాడు భజనరావు.

"ఇలాంటి పన్లు చెయ్యడానికి సిగ్గు వేయడంలా?" కోపంగా అడిగాడు భజనరావు

"నాకెందుకండి సిగ్గు; మీకుండాలి; పర్సులో పైసా లేకుండా తిరుగుతున్నారు." చెప్పాడు సన్యాసి.

—పి. హెచ్. భావనారాయణ
(గోదావరిఖని)





## ఏముంటుంది ?

కొత్తగా పెళ్ళయింది రాధ, రావు లకి.

రావు చేత ఎలాగైనా సిగరెట్లు మాని పించాలని రాధ ఉద్దేశం.

"నాకు తెలీకడుగుతాను, ఆ సిగరెట్ లో ఏముంటుందండీ అంత ఇదిగా కాలుస్తారు అంది రాధ

'పొగాకు తప్పక' చెప్పాడు రావు

—బి. శంకర్ (అచ్చంపేట)

షెడ్డులో కూర్చున్న కంట్రాక్టరు దగ్గరకు వెళ్ళేడు ఓబులేసం....

మాలక్ష్మిని ఆనుకుని అలాగేచూస్తూ నిల బడి పోయాడు తిరపతప్ప ... షెడ్డుకి వెనకాల రెండు మూడు లారీలు ఆగివున్నాయి.... అక్కణ్ణించి పశువుల ఆక్రందనలు వినిపిస్తున్నాయి

ఆ ఆక్రందనల్లో అంతులేని ఆవేదన !....

"బాబూ! ఆ పశువులు ఎందుకలా అరుస్తున్నాయి ?"— అటుగా వెడుతున్న ఓ ముసలి తాతను అడిగేడు తిరపతప్ప

"ఆటికాళ్ళు ఇరక్కొడుతున్నారు పాపం!"- చెప్పేడు తాత....

"కాళ్ళిరక్కొడుతున్నారా ?.. ఎందుకూ ?" భయంగా అడిగేడు

"ఎందుకేటిబాబూ !" ఆటిని లారీల్లో ఎక్కించి బెంగుళూరు తీసుకెడతారట.... ఒక్కోలారీలో పదో పదిహేనో పడతాయి ... అందుకని కాళ్ళిరగొట్టి పడేస్తారు ... అలా అయితే లారీలో ఇరవయ్యో పాతికో పడతాయి...."–

"అంటే.... కుప్పగా వేసి తీసుకెడతారన్న మాట "— అనుకున్నాడు తిరపతప్ప

అతని శరీరం భయంతో ఒణికిపోతూంటే- తప్పుచేసిన వానిలా మాలక్ష్మి వైపు చూశాడు.

క్షణంసేపు మాలక్ష్మి-మాలక్ష్మిలా కనిపించ లేదు....కన్నకొడుకు శంకరప్ప కనిపించాడు ఆ స్థానంలో

కళ్ళు నలుపుకుని మళ్ళీ చూశాడు

దీనంగా జాలిగా— మృత్యు ముఖంలోకి అడుగు పెట్టబోతున్న మాలక్ష్మి కనిపించగానే అతనిలోని ఉద్వేగం కట్టలు త్రెంచుకుంది

మాలక్ష్మి—శంకరప్పా ఇద్దరూ సమానంగా తోచారు తిరపతప్పకి

అంతే....!

అక్కడ మరో క్షణం ఉండలేదు

మాలక్ష్మిని తీసుకుని వెనక్కి తిరిగేడు

ఇద్దరి కాళ్ళలోకీ ఏదో దివ్యశక్తి వచ్చి చేరి నట్టు గబగబా అడుగులు పడుతున్నాయి తనను మాలక్ష్మే నడిపిస్తోందో, మాలక్ష్మిని తనే నడిపిస్తున్నాడో అర్థం కావటం లేదు.... తాము నడుస్తున్న దారేమిటో కూడా తెలియటం లేదు.

సూర్యుడు నడినెత్తికొచ్చాడు. ఎండ చుర్రుమంటోంది భుజంమీది కండువాను తీసి తలకు చుట్టుకోవాలని కూడా అనిపించలేదు తిరుపతిప్పకి నరకంలోంచి తప్పించుకుని పారిపోతున్నట్టు—తొందర తొందరగా నడుస్తున్నాడు పరిస్థితిని అర్థం చేసుకున్నట్టు - యజమానిని అంత వేగంగానూ అనుసరిస్తోంది మాలక్ష్మి

మైలు .. రెండు మైళ్ళు ... మూడు మైళ్ళు ... దూరం తరిగిపోతోంది అంతలో తిరపతప్ప కళ్ళముందు ఓ గోవులమంద కనిపించింది. ఎవరో ఇద్దరుమనుషులు - కబురు చెప్పుకుంటూ నెమ్మదిగా వాటిని తోలుకు వెడుతున్నారు.... అవికూడా మాలక్ష్మిలాగే- ఆకలి డొక్కలతో నీరసంగా కనిపిస్తున్నాయి.

"ఎక్కడికన్నా తోలుకుపోతున్నారూ?" యథాలాపంగా అడిగేడు తిరపతప్ప

"పెన్నవోబిలానికి " చెప్పేడు ఒకడు

"అక్కడకూడా పశువుల్ని కొంటున్నారా?" అనుమానంగా, భయంగా అడిగేడు ...

కాదన్నట్టు తల అడ్డంగా తిప్పేడతను....

నీకు తెలీదా అక్కడ పశువులకు ఉచితంగా దాణా పెడుతున్నారంట!....నాలుగు సినుకులు పడి, కరువు కడతేరి పోయేదాకా ఆటిల్ని గవర్నమెంటే చూస్తదంట! అవసరమయితే వైద్యం చేయటానికి పశువుల డాక్టర్లు కూడా వున్నారంట!"–ఉత్సాహంగా చెప్పేడు.

తిరపతప్ప కళ్ళు ఆనందంతో మెరిశాయి.

"ఇన్నావంటే లచ్చిమీ!"- అంటూ మాలక్ష్మిని చూశాడు ఆ మాటలు తనకూ అర్థమైనంత ఉత్సాహంగా అడుగులేస్తోంది మాలక్ష్మి

నడక.... ఒకేనడక!....శక్తికొద్దీ నడక .... మైళ్ళతరబడి నడక చుట్టూ ఎండా, వడగాలీ!.... నిప్పులమీద నడుస్తున్నా గొంతు తడుపుకోవటానికి నీటిచుక్క కరువు!.

అదేదో ఊరు.... ఎదురు బదురుగా ఇళ్లు కనిపిస్తున్నాయి ఓ ఇంటి ముందు ఆగేడు తిరపతప్ప జీరపోయిన గొంతుతో—కాసిని నీళ్ళిమ్మని అర్థించేడు ఆ ఇంటి పెద్దని


ఓ చెంబుతో నీళ్ళుతెచ్చి గుమ్మం దగ్గర పెట్టేడతను వాటిని చూడగానే ప్రాణం లేచి వచ్చింది తిరపతప్పకి ఆత్రంగా చెంబు పైకెత్తి నీళ్ళు నోట్లో పోసుకోబోయాడు అంతలో, నాలిక బయటపెట్టి-వగరుస్తూ నీళ్ళ చెంబు వైపు ఆత్రంగా, ఆశగా చూస్తున్న మాలక్ష్మి కనిపించింది

"మరో చెంబుతో మాలచ్మికి కూడా ఇప్పించండి బాబూ!" అని అడిగేడు.

ఇంటి పెద్దకి కోపమొచ్చింది

"మనుషులు తాగటానికే నీళ్ళుండటం లేదు ఆవులకీ గేదలకీ ఎక్కణ్ణించి తెమ్మంటావయ్యా?" విసుక్కున్నాడు.

బడాయి.












వసవాగుడు

"శిష్యా! ఏ మాత్రం వుత్సాహం కలిగించని విషయాల గురించి వసవోసినట్టు వాగుతూ వుండేవాడిని ఏమంటారు?" అడిగారు గురువుగారు.

"గురువు" ఠక్కునచెప్పాడుశిష్యుడు.

—ఎమ్. ధనలక్ష్మి (టి. చవటపల్లి)

ఆ సమాధానాన్ని ముందుగానే ఆశించిన తిరుపతప్ప– ఆ కాసిని నీళ్ళూ మాలక్ష్మికే పట్టించి మళ్ళీ నడక ప్రారంభించాడు.

సూర్యుడు పడమటి కొండల్లోకి దిగిపోయాడు ...

ఇద్దరూ పెన్నహోబిలం చేరుకున్నారు.... గోకులం అక్కడే విడిది చేసినట్టుగా ఎక్కడ చూసినా గోవుల మందలు.... అక్కడి నరశింహస్వామి ఆలయ ప్రాంగణంలో–సేద తీర్చుకుంటున్న పశువులు....ఆత్రంగా గడ్డి మేస్తున్న పశువులు....శ్రావ్యమైన అంబారావాలు।

ఆ దృశ్యం మనోహరంగా గోచరించింది తిరుపతప్పకి ...

క్షణం ఆలస్యం చేయకుండా తన పేరున నమోదు చేయించుకున్నాడు అక్కడి అధికారుల దగ్గర

ఒక చెట్టుదగ్గర రాటకి మాలక్ష్మిని కట్టేసి– రెండు చేతుల మధ్యా పట్టినంత గడ్డి తీసుకొచ్చి దానిముందు వేశాడు.

ఒక్కసారిగా మాలక్ష్మి తన యజమాని వైపు చూసింది. ఆ చూపులో ఎన్నివేల కృతజ్ఞతలో?!

ఆతృతగా గడ్డిమేస్తున్న మాలక్ష్మిని చూడగానే తిరపతప్ప కళ్ళల్లో ఆనంద భాష్పాలు నిలిచాయి ఆ మూగజీవి కళ్ళల్లోని కృతజ్ఞతల్ని అర్థం చేసుకోగల శక్తి తిరపతప్పకి-ఏ దేవుడిచ్చాడో మరి?.

"అప్పా! ... కాస్త అన్నం వుంది తింటావా," వెనకనించెవరో భుజం తట్టి మరీ అడుగుతున్నారు తిరుపతప్పని.

"వద్దన్నా! కడుపు నిండిపోయింది!" మాలక్ష్మినే చూస్తూండిపోయాడు తిరపతప్ప.

అంతలో ఆకాశంలోకి చంద్రుడొచ్చాడు. ఆలయ ప్రాంగణమంతా చల్లని వెన్నెల పరచుకొంది।